

గోదామును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్ది, డీసీసీబీ చైర్మన్ మార్నేని

## రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- డీసీసీబీ చైర్మన్ మార్నేనితో కలిసి గోదాం ప్రారంభించిన పెద్ది

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 30: సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని, అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురిజాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన గోదామును శనివారం ఆయన డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ముందుగా పెద్ది, మార్నేని ఎడ్ల బండిపై రాగా.. మహిళలు కోలాటాలు, రైతులు డప్పుచప్పుళ్లతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది మాట్లాడుతూ నియోజకవర్గంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను సీఎం కేసీఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎకరానికి రూ. 10 వేల చొప్పున అందించారన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. అనంతరం గురిజాల క్లస్టర్ పరిధిలోని చిన్నగురిజాల, జీజీఆర్‌పల్లి, ముగ్దుంపురం, గుంటూరుపల్లి, గురిజాల, పాతముగ్దుంపురం గ్రామాలకు చెందిన 855 మంది రైతులకు పంట నష్టపరిహారం చెక్కులకు గాను రూ. 1,20,92,000 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గురిజాల పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్, ఎంపీపీ మోతె కళావతి, డీసీసీబీ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్, ఏడీఏ తోట శ్రీనివాసరావు, ఏవో కృష్ణకుమార్, ఏఈవో మెండు అశోక్, సింధూకిరణ్మయి, భరత్, నవీన్, సర్పంచ్ గొడిశాల మమత, ఎంపీటీసీ బండారి శ్రీలత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, సీఈవో కోటి, ఆర్‌బీఎస్ గ్రామ కన్వీనర్ అన్న కోమల-రాజమల్లు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపల్లి నర్సింగం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాకయ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా మాదన్నపేట క్లస్టర్ పరిధిలోని భాంజీపేట, రాజేశ్వర్‌రావుపల్లి, పర్శనాయక్‌తండా, మాదన్నపేట, నాగుర్లపల్లి, భోజ్యానాయక్‌తండా, చంద్రయ్యపల్లికి చెందిన 1383 మంది రైతులకు 1,20,31,000 పరిహారం చెక్కులు పంపిణీ చేశారు

# ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ప్రజలు

- విపక్షాల కల్లబొల్లి మాటలను వారు నమ్మరు
- కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- 41 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్ల పంపిణీ
- పాల్గొన్న రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి



నర్సంపేటలో పంపిణీ చేసిన బ్యాటరీ సైకిళ్లతో దివ్యాంగులు

నర్సంపేట, సెప్టెంబర్ 30: ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను ఎట్టిపరిస్థితిలోనూ నమ్మొద్దని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. నర్సంపేటలోని క్యాంపు కార్యాలయంలో శనివారం 41 మందికి రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి బ్యాటరీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. అక్కడ అమలు చేయలేని పథకాలను ఇక్కడ ఇస్తామని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. వాటిని ప్రజలు విశ్వసించడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నట్లు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం కేసీఆర్ నిలబెట్టుకున్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ ఒక్క పథకంతో తెలంగాణ ప్రజలకు మేలు కలుగడం లేదన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. తెలంగాణలో దివ్యాంగులకు పింఛన్‌ను రూ. 3016 నుంచి రూ. 4016 పెంచారన్నారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో దివ్యాంగులకు ఫించన్ రూ.1000 దాటలేదన్నారు. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 5.20 లక్షల మంది దివ్యాంగులకు పింఛన్లు అందిస్తున్నట్లు వివరించారు. అలాగే, ల్యాప్‌టాప్‌లు, బ్యాటరీ సైకిళ్లు, ట్రైసైకిళ్లు, వీల్ చైర్స్, సెల్‌ఫోన్లు అందిస్తున్నారని వివరించారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, జాగృతి దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి, అలీంకో సంస్థ ప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

**ఖిలావరంగల్ గ్రౌండ్‌ను పరిశీలించిన మండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాశ్, ఎమ్మెల్యే నరేందర్**

ఖిలావరంగల్, సెప్టెంబర్ 30: ఈ నెల 6న రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. కోటలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించనున్నారు. అలాగే, నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వానా బాషా, సెంట్రల్ జోన్ డీసీపీ బారి ఖిలావరంగల్‌లోని క్రీడా మైదానాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. వాహనాల పార్కింగ్, సమావేశం ముగిసిన తర్వాత ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వాహనాలు వెళ్లే దారులపై వారు సమీక్షించారు.ఇబ్బందులు లేకుండా సమావేశం పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమ, ఇతర డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై చర్చిస్తున్న మండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాశ్, ఎమ్మెల్యే నరేందర్, అధికారులు

# సంబురంగా చాంబర్ వజ్రోత్సవాలు

- పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్, మేయర్ సుధారాణి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



జ్యోతి ప్రజ్వల చేస్తున్న ప్రజాప్రతినిధులు

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30: వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లక్ష్మీపురంలో శనివారం ఏర్పాటు చేసిన వజ్రోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లం సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిప్రజ్వల చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆధ్వర్యంలో చేసిన సేవలను కార్యదర్శి మాడురి వేదప్రకాశ్ చాంబర్ వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు, కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్, అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, సరోగసి బోర్డు రాష్ట్ర సభ్యురాలు డాక్టర్ హరిరమాదేవి, చాంబర్ మాజీ అధ్యక్షుడు దిడ్డి కుమారస్వామి, కటకం పెంటయ్య, కంభంపాటి కుమారస్వామి, తుమిక రమేశ్‌బాబు, భద్రకాళీ అర్చకుడు శేషు, చాంబర్ ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, కోశాధికారి అలె సంపత్, సహాయ కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కైలాస హరినాథ్, సుదాటి రాజేశ్వర్‌రావు, గాజుల సుమన్, కంచె సంపత్, గౌరిశెట్టి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు రాయిశెట్టి సత్యనారాయణ, సలహాదారులు వెల్దిచక్రాధర్, భూపతి ప్రభాకర్, పుప్పాల యుగేంధర్, బన్వర్‌లాల్ గోయల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్స్ 1) కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, తండ్రి: రంగారెడ్డి, మరియు 2) కట్కూరి శ్రీకాంత్ రెడ్డి, తండ్రీ: రంగారెడ్డి, R/o. రాంనగర్, హనుమకొండ నగరము మరియు జిల్లా గారల యొక్క R.C.C. గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల గల భవనము 4296.00 చదరపు అడుగుల నిర్మాణము గల భవనము యొక్క మున్సిపల్ నెం. 2-4-3 (భాగం) & 2-4-4 (భాగం), 383.50 చదపు గజాలు లేదా 320.40 చదరపు మీటర్లు గల భవనము పాతబస్ డిపో రోడ్, రామ్ నగర్, హన్మకొండ నగరం మరియు జిల్లాలో గల భవనము నా క్లయింట్స్ వారి తల్లి గారు దివంగత కట్కూరి శోభారాణి, భర్త: శ్రీనివాస్ రెడ్డి నుండి పొందబడింది. మరియు నా క్లయింట్స్ యొక్క తల్లి గారు సదరు పై తెలిపిన ఆస్తిని రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4045/1976, తేది: 13-09-1976, జాయింట్ సబ్ రిజిస్ట్రారు, వరంగల్ యందు రిజిస్టర్ కాబడిన దస్తావేజు ద్వారా కొనుగోలు చేశారు. నా క్లయింటు శ్రీకాంత్ రెడ్డి గారు తన ఇంటి నుండి అడ్వకేట్ ఆఫీసు, గోవిందరాజుల గుట్టకు వెలుతుండగా ఒరిజినల్ సేల్ డాక్యుమెంటు నెం. 4045/1976, తేది: 13-09-1976 పోయినది. కావున ఎవరైనా పైన పేర్కొన్న ఒరిజినల్ సేల్ డాక్యుమెంట్ నెం. 4045/1976, తేది: 13-09-1976 గలది దొరికినచో ఈ క్రింద పేర్కొన్న చిరునామాలో అప్పగించగలరు. నా క్లయింటు యొక్క సదరు పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజు ఎవరైనా ఏ విధముగానైన దుర్వినియోగం చేసినట్లయితే, నా క్లయింట్స్ తీసుకొనుబోవు చట్ట రీత్యా సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు. నా క్లయింట్స్ ఆస్తి పై లేదా పైన పేర్కొన్న ఒరిజినల్ సేల్ దస్తావేజు విషయమై ఎవరికైనా అభ్యంతరం ఉంటే, మీరు మీ అభ్యంతరాలను సంబంధిత పత్రాలతో సహా 3 రోజుల్లో సమర్పించవచ్చు, లేకుంటే పైన పేర్కొన్న నా క్లయింట్సు ఆస్తి పై లేదా పైన పేర్కొన్న రిజిస్టర్డ్ దస్తావేజు విషయముపై ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించబడును.

తేది: 30-09-2023,

ఇట్లు: **మాచెర్ల మేఘనాథ్,** న్యాయవాది,
ఇ.నెం. 18-4-4/1, ఉర్సు చమన్, కరీమాబాద్,
వరంగల్. సెల్: 9704028324.

## జడ్పీ స్థాయీ సంఘం సమావేశాలు

వరంగల్, సెప్టెంబర్ 30 (నమస్తేతెలంగాణ): జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జడ్పీ స్థాయీ సంఘం సమావేశాలు జరిగాయి. 1, 3, 5, 6, 7వ స్థాయీ సంఘం సమావేశాలు జరిగినట్లు జడ్పీ అధికారులు వెల్లడించారు. వేర్వేరుగా జరిగిన ఈ సమావేశాలకు వరుసగా గీసుగొండ, దుగ్గొండి, నడికూడ, నెక్కొండ, సంగెం జడ్పీటీసీలు పోలీసు ధర్మారావు, ఆకుల శ్రీనివాస్, కోడెపాక సుమలత, లావుడ్యా సరోజన, గూడ సుదర్శన్ అధ్యక్షత వహించారు. జిల్లా ప్రణాళిక, బడ్జెట్ పన్ను విధింపు, మైన్స్, పౌరసరఫరా ఆర్థిక విషయాలు, వ్యవసాయం, పశు సంవర్ధక, భూమిని సాగు యోగ్యం చేయడం, వాలు గట్లు వేయటం, సామాజిక అడవుల పెంపకం, మత్స్యపరిశ్రమ, మార్కెటింగ్, పట్టుపరిశ్రమ, మహిళల అభివృద్ధి, పిల్లల సంక్షేమం, సాంఘిక సంక్షేమం, అనుసూచిత కులాలు, వెనుకబడిన వర్గాల సంక్షేమం, పంచాయతీరాజ్, సంచార మార్గాలు, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, భూగర్భజల శాఖ, ఎస్సారెస్పీ, దేవాదుల, జాతీయ రహదారులు, విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి, నీటి పారుదల తదితర అంశాలపై చర్చించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమల్లో కొందరు అధికారులపై జడ్పీటీసీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వల్ల ప్రభుత్వ లక్ష్యాలు నీరుగారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కోరారు. 2, 4వ స్థాయీ సంఘం సమావేశాలు వాయిదా పడినట్లు జడ్పీ అధికారులు తెలిపారు. జడ్పీ సీఈవో రాంరెడ్డితోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశాల్లో పాల్గొన్నారు.



సమావేశాల్లో పాల్గొన్న జడ్పీటీసీలు, అధికారులు

**CHRISTU JYOTHI**
**INSTITUTE OF TECHNOLOGY & SCIENCE**
ESTD : 1998
TSPGECET CODE: CJIT1
(A Catholic Christian Minority Institution)
(Approved by AICTE & Affiliated to JNTUH)
Colombonagar, Yeshwanthapuram, Jangaon (Mdl & Dist), 506 167.
Website: www.cjits.ac.in. **Contact: 9346474916 & 9866348580**

**Admission Notification For M.Tech. 1st Year**
**B - Category Seats**

| M.Tech Course | Intake | B. Category Seats |
|---|---|---|
| Electrical Power Systems | 24 | 07 |

Application for admission into above mentioned M.Tech Course for the academic year 2023-24 under 'B' Category (Management quota) for the eligible candidates who posses B.Tech in EEE or its equivalent program. The Applications can be submitted in the college office on or before 05-10-2023.

Date: 30-09-2023

**FR. D. VIJAYA PAUL REDDY**
Director/Correspondent